
www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 17 ఏప్రిల్ 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





సమస్యల పరిష్కార వేదిక 'స్పందన'



వికాస్ మర్మత్, కమిషనర్

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రజా సమస్యల పరిష్కార వేదికగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కమీషనర్ వికాస్ మర్మత్ ఆకాంక్షించారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగే స్పందన వేదికలో ప్రజలు వారి సమస్యల పరిష్కారం కోసం 'డయల్ యువర్ కమీషనర్' కార్యక్రమంలో భాగంగా ఉదయం 9:30 నుంచి 10:30 వరకు 0861-2355678 నెంబరుకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చునన్నారు. అనంతరం కార్యాలయంలో కమీషనర్ ను నేరుగా కలిసి సమస్యలను ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ప్రజల సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను స్వీకరించిన అనంతరం కార్పోరేషన్ కార్యాలయంలోని అన్ని విభాగాల అధికారులను సమన్వయం చేసుకొని సమస్యలనుపరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తామన్నారు.

దేశాన్ని కాపాడుకుందాం..!

సిపిఎం, సిపిఐ పిలుపు - కొనసాగుతున్న ప్రచార భేరి



ప్రజాశక్తి-వలేటివారిపాలెం

భారతదేశాన్ని మతోన్మాదుల భారి నుండి కాపాడుకునేందుకు లౌకిక పార్టీలు, వామపక్షాలు, దళిత, ప్రజాస్వామికవాదులంతా ఏకం కావాలని సిపిఎం వివిపాలెం మండల కార్యదర్శి మాదాల రమణయ్య పిలుపునిచ్చారు. 'మోడీని సాగనంపుదాం-భారతదేశాన్ని రక్షించు కుందాం' అని సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల 14 నుంచి 30వ తేది వరకు ప్రచారభేరి జీబుజాత ప్రారంభించారు. మండల కేంద్రమైన వలేటివారిపాలెంకు ఆదివారం సాయంత్రం చేరుకుంది. బస్టాండ్ సెంటరులో జాతానుద్దేశించి సిపిఐ, సిపిఎం కందుకూరు నియోజకవర్గ నాయకులు బూసి సురేష్, జివిబి కుమార్, కెవిపిఎస్ జిల్లా కమిటి సభ్యులు గుండ్లతోటి మాధవమూర్తి, రాళ్ళపాడు పరిరక్షణ రైతుకూలి సంఘం కార్యదర్శి మిట్ట నోసల సుబాను తదితరులు మాట్లాడారు. దేశంలో అవినీతి పెరుగు తుంది, మేము అంత మొందిస్తామని గద్దెనెక్కిన మోడీ ప్రభుత్వం ఎనిమి దేళ్లలో దేశాన్ని అనివిధాలా దివాలా తీయించినట్లు పేర్కొన్నారు. జాతా బడేవారిపాలెం, పో కూరు, అంకభూ పాలపురం తదితర గ్రామాల్లో పర్యటించింది. జాతాలో సిపిఎం మండల నాయకులు పల్రె భాస్కరరావు, మంగి లాజరు, మంగి జక్రయ్య, పి శివ, సిఐటియు నాయకులు కె నాగూర్, సిపిఐ నాయకులు మురళీకృష్ణ, కె రామమూర్తి, పిన్నిక అంజయ్య, మర్రి అంజయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి -పొదలకూరు : మండలంలో అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా ఆదివారం మూడో రోజు స్థానిక ఏపీజీబి బ్యాంకు వెనుక వున్న ఆచార్య ఆపార్ట్‌మెంట్‌లో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. పొదలకూరు అగ్ని మాపక సిబ్బంది ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

చలి వేంద్రం ప్రారంభం

రాపూరు : రాపూరు యూత్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక గ్రంథాలయ ప్రాంగణం వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎస్ఐ కాంతి కుమార్ ఏ ఎస్ ఐ వెంకటేశ్వర్లు పాల్గొని ప్రారంభించారు అనంతరం మజ్జిగ పంపిణీ చేశారు. రాపూర్ యూత్ క్లబ్ అధ్యక్షులు నరికే శివకుమార్ ఉపాధ్యక్షులు శోక పెంచలయ్య జనరల్ సెక్రెటరీ శ్రీ విష్ణు యోగి కార్యవాహ సభ్యులు నాగరాజు రామ్ నారాయణ ప్రసాదు శైలేష్ మోషే ఉన్నారు.

ప్రభుత్వ భూమిని పరిరక్షించండి..!

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వండి - ఎంపి 'ఆదాల'కు సిపిఎం బృందం వినతి



ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి వినతిపత్రం అందజేసి సమస్యను వివరిస్తున్న సిపిఎం జిల్లా నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు : రూరల్ పరిధిలోని కల్లూరు పల్లి చెరువు సంబంధించిన నిరు పయోగంగా ఉన్నటువంటి సర్వేనెంబర్ 08లో 77 ఎకరాల భూమిని గ్రావెల్, రియల్ ఎస్టేట్ కబ్జాదారుల నుంచి కాపాడి పేదలకుకు పంపిణీ చేసే విధంగా ప్రభుత్వానికి సిఫారస్సు చేయాలంటూ ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డికి సిపిఎం నాయకులు వినతిపత్రం అందజేశారు. శనివారం నగరంలోని ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి క్యాంపు కార్యాల యంలో కలిసిన సిపిఎం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్ మాట్లాడుతూ కల్లూరు పల్లి ప్రాంతం సమీపంలోని చెరువుకు సంబంధించిన భూమిలో నిరుపేదల అనేక మంది నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నారన్నారు. వీరందరికీ జగనన్న కాలనీల్లో స్థలాల కేటాయింపు జరగకపోవడంతో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారన్నారు. ఇప్పటికే కొంత మంది ఈ ప్రాంతం నుంచి అక్రమంగా గ్రావెల్ తరలించడంతో చెరువు ప్రాంతంలో పెద్దపెద్ద గుంటలు ఏర్పడ్డాయని, నిరుపేద ప్రజల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి ఆ ప్రాంతంలో గుడిసెలు వేసుకొని జీవిస్తున్న వారికి స్థలాలు కేటాయించే విధంగా కృషి చేయాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య, రూరల్ కార్యదర్శి వర్గ సభ్యులు కిన్నెరకుమార్, నాయకులు కట్టా సతీష్ , పలువురు బాధితులున్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -నెల్లూరు

ఎపిపి జెసి క్యాలెండర్‌ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఆదివారం సాయంత్రం క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నైపుణ్యవంతమైన ఫోటోగ్రాఫర్లు జిల్లాలో ఉండటం ఎంతో విశేషమన్నారు. మొత్తం వార్తాంశాన్ని ఒక ఫోటో ద్వారా వివరించగల సమర్థత జిల్లా ఫోటోగ్రాఫర్ ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో ఏపీపీజే యూనియన్ నెల్లూరు శాఖ నాయకులు జాకీర్. మాలాద్రి. గణేష్. వెంకట్. విజయ కష్ణ.. మజ్జు దేవా పాల్గొన్నారు.

నెక్లెస్ రోడ్డు నిర్మించండి..!

నుడా ఆఫీసు ముట్టడిస్తాం.. - ఎంఎల్ఎ 'కోటంరెడ్డి'

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు నగరానికి మణిహారంగా ఉండే నెక్లెస్‌రోడ్డు, గణేష్ ఘాట్ పనులు వెంటనే చేపట్టాలని నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం రూరల్ ఎంఎల్ఎ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఎంఎల్ఎ మాట్లాడుతూ టెండర్లు పిలిచి 6 నెలలు పూర్తయిందన్నారు. శంకుస్థాపన జరిగి 6 నెలలు దాటినా ఎన్.టి.ఆర్. నెక్లెస్ రోడ్డు గణేష్ ఘాట్ పనులు ఇంకా ప్రారంభం కాలేదన్నారు. నుడా వి.సికి లేఖ రాశానని, , అధికారులు చొరవ తీసుకొని 15 రోజుల్లో ఎన్.టి.ఆర్. నెక్లెస్ రోడ్డు - గణేష్ ఘాట్ పనులు ప్రారంభించకుంటే నుడా కార్యాలయాన్ని పెద్దఎత్తున ముట్టడిస్తామన్నారు. తన కలల స్వప్నం ఎన్.టి.ఆర్. నెక్లెస్ రోడ్డు - గణేష్ ఘాట్ అన్నారు. బారాషాహీద్ దర్గాకి ఆర్థిక అనుమతుల మంజూరుకు రాజకీయాలకు అతీతంగా అందరు ఒక్కతాటిపై నిలబడి కషి చేశామో అలాగే ఎన్.టి.ఆర్. నెక్లెస్ రోడ్డు - గణేష్ ఘాట్ కు కూడా రాజకీ యాలకు అతీతంగా అందరు ఒక్కతాటిపై నిలబడి ముందుకు సాగితే అధికార యంత్రాంగం ముందుకు కదిలి పనులు ప్రారంభిస్తుందన్నారు. ఎన్.టి. ఆర్. నెక్లెస్ రోడ్డు - గణేష్ ఘాట్ అభివద్ధికి అన్ని దేవస్థానాలకు వెళ్లి అందరిని ఇందులో భాగస్వామ్యం చేస్తామన్నారు.రూ. 17.55 కోట్ల తో ఎన్.టి.ఆర్. నెక్లెస్ రోడ్డు - గణేష్ ఘాట్ పనులు పూర్తయితే ఏవిధంగా ఉంటుందో వీడియో ప్రెజెంటేషన్ వేసి చూపించారు. కొందరు వ్యక్తులు కావాలనే ఈ పనులు నిలుపుదల చేస్తున్నారని, మరో పోరాటానికి తాను సిద్ధమౌతున్నట్లు తెలిపారు.



మీడియాతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

విద్యార్థిని మృతిపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలి

ఎస్ఎఫ్ఐ డిమాండ్

ప్రజాశక్తి-నెల్లూరు

రూరల్ నియోజకవర్గ పరిధిలోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని మృతిపై పోలీసులు సమగ్ర దర్యాప్తు చేసి ఘటనతో సంబంధం ఉన్న ప్రతిఒక్కరిని కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. శనివారం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు ఓ ప్రకటన విడుదల చేశారు. ఈనెల 9వ తేదిన వసతిగృహంలో విద్యార్థిని అనుమానాస్పదంగా మృతి చెందినప్పటికీ కళాశాల యాజమాన్యం ఈ సమాచారాన్ని గోప్యంగా ఉంచడం దారుణమన్నారు.. తన కుమార్తె మృతి చెందడంతో తీవ్ర మనస్థాపానికి గురైన మృతురాలి తండ్రి ఆత్మహత్యాయత్నం చేయడంతో అసలు విషయం ఆలస్యంగా బయటకు వచ్చిందన్నారు. హాస్టల్లో చనిపోయిన విద్యార్థిని మరణాన్ని బయటకు రానివ్వకుండా రహస్యంగా ఉంచిన యాజమాన్యంపై, మృతురాలిని ప్రేమ పేరుతో మోసం చేసి వ్యక్తిపై, ఈ వ్యక్తిని కాపాడేందుకు ప్రయత్నాలు చేస్తున్న వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కళాశాలకు చెందిన హాస్టల్‌లో ఈ ఘటన చోటు చేసుకున్నప్పటికీ కళాశాల యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి సరైనది కాదన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల తమ పిల్లలను విద్యాసంస్థల యాజమాన్యాల మీద నమ్మకంతో లక్షలు చెల్లించి పాఠశాల/ కళాశాల అనుబంధ హాస్టల్లో ఎంతో నమ్మకంతో చేరుస్తున్నారు ,కానీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వ అనుమతులు లేకుండా విచ్చలవిడిగా కళాశాల అనుబంధ హాస్టల్లు ఏర్పాటు చేసే నిర్వహిస్తున్న సంబంధిత యాజ మాన్యాలపై అధికారుల చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో పలు పాఠశాలలకు/ కళాశాలకు అనుబంధంగా ఉన్న హాస్టల్లే రాష్ట్రంలో పలువురు విద్యార్థులు మానసిక శారీరిక ఒత్తిడి పలు రకాలైన కారణల తో ఆత్మహత్యలకు నెలవుగా మారిపోతున్నాయన్నారు.

నాదెండ్ల భాస్కరరావు పరామర్శ

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరుకు చెందిన సీనియర్ నాయకులు సయ్యద్ ఆరిపుద్దీన్ కుమారుడు అబ్బాస్ అలీ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ సెంచరీ హాస్పిటల్ చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్ రావు ఆసుపత్రికి విచ్చేసి సయ్యద్ అబ్బాస్‌ని పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. టిడిపి నెల్లూరు జిల్లా ఉపాధ్యాక్షులు రాజేష్, మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ ఎంఎల్ఎలు ఇతర నాయకులు ఆసుపత్రికి విచ్చేసి అబ్బాస్ అలీని పరామర్శించారు.



అబ్బాస్ అలీని పరమర్శిస్తున్న నాదెండ్ల భాస్కర్ రావు

పాఠశాలకు సాయం అందజేత

ప్రజాశక్తి -కందుకూరు:కందుకూరు జడ్‌పి బాయ్స్ స్కూల్ 1971 బ్యాచ్‌కి చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం స్వర్ణ పాలెస్‌లో సమావేశమయ్యారు. తాము చదువు కున్న బాయ్స్ స్కూల్‌కు రూ.47,500, గర్ల్స్ స్కూల్‌కు రూ.69,500 విలువగలిగిన బీరువాలు, గ్రౌండ్‌కు పార్కు వైపు రూ.1,71,000 విలువచేసే గేటును అందజేశారు. గర్ల్స్, బాయ్స్ స్కూల్స్ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొని ఈ కార్యక్ర మాన్ని నిర్వహించినా జెవి నాగేశ్వరరావు, చిన్ని సుబ్రహ్మణ్యం, సయ్యద్ దావూద్ భాషా ల తో పాటు బ్యాచ్ పూర్వ విద్యార్థులను అభినందించారు. వీరి బ్యాచ్‌లో మరణించిన కే. శే. తాత పళని, షేక్ అల్తాఫర్ రహిమాన్, ఎస్‌వి కొండలరావు, ఎస్‌వి నరసింహారావులకు శ్రాద్ధాంజలి ఘటించారు. పూర్వవిద్యార్థులందరు కలిసి పై కార్యక్రమాలు పూర్తి చేసుందుకు కృషి చేసిన దావూద్ భాషా ను సన్మానంచినారు.



వైసిపిలో 20 కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి -కందుకూరు: కందుకూరు మునిసిపాలిటీ పరిధిలోని 28వ వార్డు పడమటి యాదవపాలెంలో టిడిపికి 20 కుటుంబాలు వైసిపిలో చేరాయి. గత నాలుగేళ్ల నుంచి వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, బిసిలకు సముచిత స్థానం కల్పిస్తున్న సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, ఎంఎల్ఎ మాను గుంట మహీధర్ రెడ్డి నాయకత్వాన్ని బలపరి చేందుకు ఎంఎల్ఎ ఆధ్వర్యంలో పార్టీలో చేరుతున్నట్లు పడమటి యాదవ్ పాలెం యూత్ తెలుగుదేశం పార్టీకి చెందిన 20 కుటుంబాల వారు తెలిపారు. యల్లావుల మురళీకష్ణ, యల్లావుల నరసింహ, దేవరాల శ్రీను ఆదిశేషు మోడే, బక్క ముంతల అశోక్, గొర్రె కిరణ్, నరసింహ తదితరులకు ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంఎల్ఎ మహీధర్ రెడ్డి

ఇంటింటా ప్రచారం

ప్రజాశక్తి -ఉలవపాడు :మండలంలోని భీమవరం సచివాలయం1లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి తిరిగి జగనన్న ప్రవేశపెట్టిన పథకాల ద్వారా ఏ విధంగా లబ్ధి పొందుతున్నారో అడిగి తెలుసుకుంటున్నారు. గృహ యజమానుల నుంచి అంగీకారంతో గహాలకు జగనన్నే మా నమ్మకం స్టిక్కర్లను అంటించారు. వైసిపి నాయకులు చీమకుర్తి కష్ణారెడ్డి, 1 సచివాలయ కన్వీనర్ చిడితోటి నారాయణ ఉలవపాడు వైస్ ఎంపీపీ దాసరి రమణయ్య, భీమవరం గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు శారదమ్మ గహసారథులు పొంతగాని ప్రసాదరాను, చిడితోటి, రత్నావళి , చెక్క మాలెమ్మ , చిడి తోటి మాలెమ్మ, వాలంటీర్లు చిడితోటి సౌమ్య, దాసరి అరుణచంద్ర ,పులగర శివకుమార్, చక్క అలేఖ్య పాల్గొన్నారు.



'ప్రకాశం'లో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం

ప్రజాశక్తి -కందుకూరు : ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో ఇఇఇ బ్రాంచి (ఎలక్ట్రికల్) విద్యార్థులంటే ఉద్యోగాల సృష్టికర్తలని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య ప్రశంసించారు. ఆదివారం ఫైనలియర్ విద్యార్థుల వీడ్కోలు సభకు ముఖ్య అతిథిగా హాజరైన రామయ్య మాట్లాడుతూ సాధారణంగా ఇంజనీరింగ్ విద్యార్థులు ఉద్యోగం ఉద్యోగం అంటూ ఆందోళన చెందు తుండటం సహజమన్నారు. ప్రకాశంలో ఇతర బ్రాంచీల విద్యార్థులు క్యాంపస్ ఇంటర్వ్యూలు, కార్పొరేట్ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తుంటా రన్నారు. ఇఇఇ విద్యార్థులు అత్యధిక శాతం జాబ్ క్రియేటర్స్‌గా విద్యుత్ చెందడం హర్షనీయమన్నారు. బీటెక్ డిగ్రీ పొందిన ఇద్దరు పూర్వ విద్యార్థులు గురు,శుక్రవారాల్లో కాలేజీకి వచ్చి వారు చేస్తున్న సొంత కంపెనీకి 12 మంది విద్యార్థులను రెండు లక్షల వార్షిక వేతనంతో ఎంపిక చేసుకున్న సంఘటన ప్రకాశంకు మధురానుభూతిగా రామయ్య అభివర్ణించారు. డిగ్రీ పూర్తి కాగానే వారు హైదరాబాదులో తెలిసిన కంపెనీలో శిక్షకులుగా చేరి ప్రస్తుతం 4-5 లక్షల వార్షిక వేతనం పొందుతున్నట్లు విద్యార్థులకు తెలిపారన్నారు. ప్రస్తుతం ఆ కంపెనీ టర్నోవర్ 70 కోట్లు కాగా త్వరలో 100 కోట్ల రూపాయలకు చేరుకుంటుందని విద్యార్థులు ఇంట్రాక్షన్ సమావేశంలో పేర్కొన్నారు. కర్ణాటక, చెన్నై ,హైదరాబాద్‌లోని భారీ కార్పొరేట్ సంస్థలకు విద్యుత్ మౌలిక వసతులు కాంట్రాక్టులు చేసే కంపెనీలో డిజైనర్‌గా ఉద్యోగం చేస్తున్నామని వారు వివరించారు. బెంగళూరులో మరో కార్పొరేట్ కంపెనీలో హెచ్.ఆర్ గా విధులను నిర్వహిస్తున్న మరో పూర్వ విద్యార్థి ఇఇఇ విద్యార్థులకు వర్క్ షాప్ నిర్వర్తిస్తూ సాఫ్ట్ వేర్ ఉద్యోగాలలలో పలు ఒడిదుడుకులుంటాయని, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ లాంటి కోర్ జాబ్ లలో స్థిరత్వం ఉంటుందని ఉద్భోదించడం తమ విద్యార్థులు అధిక శాతం ఉద్యోగాల సష్టి కర్తలవుతున్నారని రామయ్య పేర్కొన్నారు. ప్రకాశం అకడమిక్ ఇంన్ చార్జ్ ఎస్.ఎం.మీరావలి, సహచరులు షరీఫ్, ఆర్ రూప, శ్రీదేవి విద్యార్థులను ఆది నుంచి జీతాల కోసం ఉద్యోగాలు వెతుకులాట కాకుండా పది మందికి ఉద్యోగాలు ఇచ్చే రంగం వైపు మళ్ళించడం ఇఇఇ విద్యార్థులు సులభతరంగా ఉపాధి పొందుతున్నారని రామయ్య వివరించారు. సాంకేతిక డైరెక్టర్ కె విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలకు శిక్షణ-ఎంపికల్లో ఎదురవు తున్న కష్ట నష్టాలు చెప్పనలవి కానివిగా పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్స్ (ఈ.సి.ఈ) విద్యార్థులను కూడా ఎంబెడెడ్ సిస్టమ్ లాంటి కోర్ కంపెనీల వైపు ఆసక్తి కలిగించేందుకు కషి చేస్తున్నామన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న కంచర్ల రామయ్య

పూల స్వాగతం

తొలుత కార్యాలయం నుంచి ఓపెన్ ఆడిటోరియం వరకు పూల గుచ్చాల సమర్పణతో ఘన స్వాగతం పలికారు. ఆడిటోరియంలో వేదిక వరకు కరస్పాండెంట్ రామయ్య, శ్రీనివాస్, అధ్యాపకులను పూల జల్లులతో తీసుకెళ్లారు. జ్యోతి ప్రజలనతో కార్యక్రమాన్ని రామయ్య ప్రారంభించారు.

'నారాయణ'లో గ్రాడ్యుయేషన్ వేడుకలు

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు నారాయణ ఒలంపియాడ్ స్కూల్లో యుకెజి నుంచి 1వ తరగతికి, ఐదో తరగతి విద్యార్థులు ఆరవ తరగతికి వెళుతున్న సందర్భంగా స్కూల్లో ఆదివారం గ్రాడ్యుయేషన్ సెలబ్రేషన్స్ నిర్వహించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, నాటకాలు ఆకట్టు కున్నాయి. ఎజిఎం పెద్ది రెడ్డి, ఆర్ఐ విజయ లక్ష్మీ, నారాయణ ఒలంపియాడ్ స్కూల్ ప్రిన్సిపల్ సుభాని, కోఆర్డినేటర్ మోహినీ, అప్ష వైస్ ప్రిన్సిపల్ ఆశాక్రాంతి, లక్ష్మీ దేవి ఉన్నారు.



ఆవార్డు అందుకుంటున్న చిత్తూరు వెంకటేశ్వర్లు

వెంకటేశ్వర్లుకు అవార్డు ప్రదానం

ప్రజాశక్తి -కందుకూరు : పూలే జన్మదిన సందర్భంగా స్టేట్ పూలే పురస్కర అవార్డు ఆది వారం తిరుపతిలో ప్రదానం చేశారు. కందుకూరు జిల్లా పరిషత్ బాయ్స్ స్కూల్లో తెలుగు ఉపా ధ్యాయుడుగా పని చేస్తున్న చిత్తూరు వెంకటేశ్వర్లుకు స్టేట్ అవార్డు అంద జేశారు. ఈ కార్యక్ర మానికి ఎపి, తెలంగాణ జస్టిస్ చంద్రకుమార్, తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ శకర్, జర్నలిస్ట్ ఇంద్రవెల్లి రమేష్ పాల్గొన్నారు. పూలే టీచర్స్ పెదరేషన్స్ తిరుపతి వారు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

కాకాణి రమణారెడ్డికి నివాళి

ప్రజాశక్తి -పొదలకూరు : మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తండ్రి కాకాణి రమణారెడ్డి ద్వితీయ వర్ధంతి వేడుకలు ఆయన స్వగ్రామమైన మండలంలోని తోడేరు లో ఆదివారం జరిగాయి. ఈ కార్యక్రమంలో మంత్రి కాకాణి తన కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. తొలుత ఆయన తండ్రి కాకాణి రమణారెడ్డి ఘాట్ వద్దకు చేరుకొని పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన తన స్వగహంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాకాణి రమణారెడ్డి 2021 మే 7 వ తేదీన మరణించారు. తెలుగు తిథుల ప్రకారం ఆదివారం వర్ధంతి కావడంతో ఈ వేడుకలను జరిపారు. మండలంలోని పలువురు ప్రజా ప్రతినిధులు,అధికారులు కాకాణి అభిమానులు రమణారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



రమణారెడ్డి ఘాట్ వద్ద నివాళి అర్పిస్తున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

శివాలయంలో పూజలు

ప్రజాశక్తి -పొదలకూరు : పట్టణంలోని పురాతనమైన వినాయక, కామాక్షి తాయి రామ లింగేశ్వరస్వామి దేవస్థానం లో ప్రాచీన కాలం నాటి మహాశివునికి దేవస్థానం చైర్మన్,సభ్యులు, ఆలయ అధికారుల పర్యవేక్షణలో వేద పండితులు ఆధ్వర్యంలో తొలి సారిగా అన్నాభిషేకం నిర్వహించారు. మాస శివరాత్రి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధానార్చకులు ప్రసాద్ స్వామి తెలిపారు.

ప్రజా మద్దతు సర్వే పూర్తి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మండలంలోని వరకవిపూడి, అనంతపురం గ్రామాల ప్రజా మద్దతు సర్వే కార్యక్రమం ఆదివారంతో పూర్తయింది. ఈ మేరకు 80 శాతం పంచాయతీ ప్రజలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపినట్లు మండల జగనన్న సచివాలయ కమిటీ ఇన్‌ఛార్జి తలమంచి సురేంద్ర బాబు పేర్కొన్నారు. వైసిపి నాయకులు, సర్పంచ్ ఇసనాక రమేష్ రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్ ఉన్నారు.

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి - లింగసముద్రం : లింగసముద్రం పంచాయతీలోని జంపాలవారిపాలెం గ్రామానికి చెందిన కుందూరి తిరపతమ్మ కేన్సర్ సోకి భాదపడుతోంది. మందులు కొనలేని పరిస్థితిని చూసిన డాక్టర్ షేక్ షఫి ఆమెకు సాయం చేయాలని మధ్యప్రదేశ్‌లో స్థిరపడిన తన మిత్రుడు ఎస్‌వి కన్స్ట్రక్షన్స్ అధినేత, మండలం లోని గంగపాలెం గ్రామ నివాసి అయిన చిరుమామిళ్ల లక్ష్మయ్య కుమారుడు కిశోర్‌కు విషయం చెప్పారు. వెంటనే స్పందించిన కిషోర్ ప్రతి నెల రూ. 5వేలు అందిస్తా మని చెప్పారు. అందులో భాగంగా ఆదివారం సాయంత్రం కిషోర్ మిత్రుడు, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు డాక్టర్ షేక్ షఫి ఆధ్వర్యంలో మాజీ ఎంపిపి పూరిమిట్ల బాలకోటయ్య, సిపిఎం మండల కార్యదర్శి చప్పిడి కొండలరావు తిరపతమ్మకు నిత్యావసర సరుకులను అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు, ఆమె కుమార్తెకు ప్రతి నెలా రూ. 5 వేలు అందిస్తానని కిశోర్ ముందుకు రావడం అభినందనీయమన్నారు.



తిరపతమ్మకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-నెల్లూరు : ఆమంచెర్ల గ్రామం సమీపంలోని సేవా జ్యోతి కుష్ఠ వ్యాధిగ్రస్తుల పునరావాస కాలనీ వాసులకు బి.ఆర్ అంబేద్కర్ జయంఇని పురస్కరించుకొని ఎల్ఐసి ఎస్‌సి,ఎస్‌టి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులు, దుస్తులు, మందులు, పంపిణీ చేశారు. ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎల్ఐసి నెల్లూరు డివిజన్ ఎస్‌డిఎం జికెఆర్‌వి రవికుమార్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఎస్‌సి,ఎస్‌టి సంక్షేమ సంఘం అధ్యక్షులు బి.శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి డి.చెన్నయ్య, సీనియర్ బ్రాంచి మేనేజర్లు వి.విశ్వేశ్వర్ ఉన్నారు.

ఉపాధ్యాయుడికి అవార్డు

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరుకు చెందిన ఉపాధ్యాయుడు బి.వి.రమణకు మహాత్మ జ్యోతిరావు పూలే ఎక్సలెన్స్ అవార్డు ఆదివారం ఇచ్చి సత్కరించారు. జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా పూలే టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సామాజిక బాధ్యతతో పనిచేస్తున్న బి.వి.రమణకు మాజీ జడ్జి చంద్రశేఖర్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి వి శేఖర్, జర్నలిస్ట్ రమేష్ చేతుల మీదగా మహాత్మ జ్యోతిరావు పూలే ఎక్సెలెన్స్ అవార్డు అందజేశారు. వివిధ రకాలుగా సామాజిక కార్యక్రమాలు, విద్యార్థులకు చదువుకునే స్టడి మెటీరియల్ ఇవ్వడం వంటి కార్యక్రమాలు చేస్తున్న బివి రమణకు ఈ అవార్డు అందజేశారు. తిరుపతిలోని దుర్గాబాయి దేశముఖ మహిళా ప్రాంగణంలో ఈ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు.



ఆవార్డు అందుకుంటున్న బివి రమణ

పూరిల్లు దగ్ధం

ప్రజాశక్తి-వలేటివారిపాలెం : మండలంలోని పోకూరు గ్రామ ఎస్టీకాలనీలో నివాసం ఉంటున్న తలపల ఏసురత్నం పూరిల్లు ఆదివారం మధ్యాహ్నం పూర్తిగా దగ్ధమైంది. కుటుంబ పెద్దలు పని నిమిత్తం బయటకు వెళ్లారు. ఈ క్రమంలో పిల్లలు వంట చేసేందుకు ప్రయత్నించగా, నిప్పురవ్వలు ఎగిసిపడి ప్రమాదం సంభవించింది. ప్రమాదంలో ఇల్లు పూర్తిగా కాలిపోయింది. దీంతో పాటు ఇంట్లో ఉన్న బట్టలు, ఆధార్, రేషన్‌కార్డులు వంటి విలువైనవన్నీ దగ్ధమ య్యాయి. బాధితులు కట్టు బట్టలతో మిగిలారు. ప్రభుత్వం స్పందించి బాధితులకు న్యాయం చేయాల్సిన అవసరం ఉంది. వారికి శాశ్విత గృహం కట్టించి ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు. విషయం తెలుసుకున్న మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ గట్టమనేని చెంచురామయ్య, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి గురిజాల బెంజిమెన్, గౌడపేరు శింగయ్య, తెలుగుయువత అధ్యక్షులు బద్దిపూడి శిఖామణి, జలదంకి పాపయ్య తదితరులు ఆ కుటుంబాన్ని పరామర్శించింది. ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



పూర్తిగా దగ్ధమైన పూరిల్లు

పేదలకు భోజనం పంపిణీ

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలో ఆగ్నేష్ మల్టీపర్పస్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఫ్రెండ్స్ ఆఫ్ ఆగ్నేస్ చారిటబుల్ ఫౌండేషన్ వారి సహకారంతో ఆదివారం ఫాదర్ మైఖేల్ పుట్టినరోజు సందర్భంగా 100 మంది పేదలకు అన్నం ప్యాకెట్లను గ్రామాలలో బస్టాప్ సెంటర్, వీధుల్లో వున్న పేదలకు ఆహార పంపిణీ చేశారు. సంస్థ అధ్యక్షులు కానగల వెంకట రమణయ్య మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా పేదలకు ఉచితంగా టైలరింగ్ నేర్పించడం, వృద్ధులకు వికలాంగులకు చేయూత నివ్వడం, తల్లీతండ్రి లేని పిల్లలకు సాయం చేయడం జరుగుతుందన్నారు.

ఘనంగా ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి-ఉదయగిరి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 2024లోనూ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ గడియాల్చి ఎస్దాని ఆదివారం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ముస్లింల శ్రేయస్సు కోసం నిరంతరం పాటుపడుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. కార్యాక్రమంలో ముస్లిం మతపెద్దలు షేక్ రంతుల్లా, హనీఫ్ అయాజ్ ఖాలీది చిష్టి, మస్తాన్, సుభాని, బాబు పాల్గొన్నారు.

బిఎస్ఆర్ విగ్రహ ఏర్పాటు పనుల పరిశీలన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : 26వ తేదీన ఆత్మకూరు పట్టణంలోని బిఎస్ఆర్ సెంటర్ వద్ద ఏర్పాటు చేయనున్న ఆత్మకూరు పెద్దాయన, మాజీ ఎంఎల్ఎ బొమ్మిరెడ్డి సుందరరామిరెడ్డి కాంస్య విగ్రహ ఏర్పాట్లను ఆదివారం పలువురు పరిశీలించారు. బిఎస్ఆర్ కుమారులు మాజీ ఎంఎల్‌సి, మాజీ జెడ్‌పిటిసి చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, ఆత్మకూరు మాజీ సర్పంచ్ మాజీ మండలాధ్యక్షులు డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి తనయుడు బొమ్మిరెడ్డి.తారకనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై మాక్‌డ్రిల్



ప్రజాశక్తి-ఉదయగిరి : అగ్ని ప్రమాదాలపై ఇంళ్లల్లో జరిగే ప్రమాదాల నివారణపై అగ్నిమాపక అధికారి చంద్రమౌళి మహిళలకు అవగాహన కల్పించారు. ఆదివారం స్థానిక బీసీ కాలనీలో మూడవరోజు అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. వంట గ్యాస్‌పై మహిళలు భయాందోళన చెందొద్దని ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలపై అవగాహన కలిగి ప్రమాదాలను నిర్మూలన చేయొచ్చన్నారు. అనంతరం తమ సిబ్బందితో గ్యాస్ లీకేజీ అగ్ని ప్రమాదాలు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగినప్పుడు చేపట్టవలసిన చర్యలను డెమో రూపంలో మహిళలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిబ్బంది కాలనీవాసులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్‌ల వద్ద మూడోరోజూ ఫైర్ సిబ్బంది మాక్‌డ్రిల్ నిర్వహించారు. అగ్ని ప్రమాదాలపై అక్కడ ఉన్న సిబ్బందికి వివరిస్తూ పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఇన్ ఛార్జి అగ్నిమాపక అధికారి బి.పెంచలయ్య సిబ్బంది వెంకటేశ్వర్లు, రాజేష్, సంధాని వేమారెడ్డి పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి చేయూత

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణ వెంగళరావు నగర్ 25వ వార్డ్ పరిధిలో నివాసం ఉంటున్న షేక్.హుసేన్ కుమారుడు బాదుల్లా (పుట్టుకతో మూగ, చెముడు) నిరుపేదలు తల్లి చిన్నప్పుడే చనిపోతే ఆ అబ్బాయికి అన్నీ తండ్రే అయి, చూసుకుంటూ జీవనం సాగిస్తున్న కుటుంబం గురించి తెలుసు కున్న హ్యాపీ సేవా సంస్థ రంజాన్ పండుగను పురస్కరించుకొని 25 కేజీలమంచి సోనా మసూరి బియ్యంతో పాటు కొంత నగదు అందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ మొహమ్మద్ మునీర్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు సయ్యద్. ఘనీబాషా, 25వ వార్డ్ వైసిపి ఇన్‌చార్జ్ పట్టణ ప్రచార కార్యదర్శి నెల్లూరు వెంకటేశ్వరరెడ్డి, సంస్థ సలహాదారులు మొగల్.సిరాజ్ అహ్మద్ బేగ్, ఉపాధ్యక్షుడు దేవరకొండ.విజయ్, కార్యదర్శి మారుబోయిన.నాగరాజు, సభ్యులు నేలపాటి.మాధవ, ఇట్టా.అనిల్, షేక్.షఫీ పాల్గొన్నారు.

నిందితులు అరెస్టు

ప్రజాశక్తి-ఉదయగిరి : అడవుల్లో అంటించిన నిప్పుపై పలువురిని అటవీ శాఖ నీయమనిబంధనలు చట్టపరంగా పలువురిని అదుపులోకి తీసుకున్నట్లు అటవీశాఖ అధికారి టి.ఉమామహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన ప్రకటనలో తెలుపుతూ ఉదయగిరి రేంజ్ కృష్ణంపల్లి సెక్షన్ ఆర్లపాడియా బీట్ పరిధిలోని అర్లపడియా కృష్ణంపల్లి గ్రామలను అనుకోనివున్న బైరావకొండ రిజర్వు అడవిలో నిప్పు పెట్టిన గొర్రెల కాపారులను గుర్తించినట్లు ఆయన తెలిపారు. గట్టిబోయిన గరటయ్య గట్టి బోయిన రత్తయ్య, తిరుపతయ్య, రేగిదాల పెద్ద చెన్నయ్య, వరికూటి రామ లక్ష్మయ్య, కుమ్మయ్య వురఫ్ వెంకటేశర్లు, గట్టిబోయిన రమణయ్యలతో పాటు ఆర్లపాడియా గ్రామానికి చెందిన శీను, వెంకటయ్య, మాల్యాద్రి అతని అనుచరులు గొడ్డెలు రాయుడు, రాయప్ప జాన్, కాశీనాయనా ఆశ్రమం దగ్గర నిప్పు అంటించినట్లుగా గుర్తించామన్నారు. వారిపై అటవీ చట్టంతో కేసు నమోదు చేసి వారిని న్యాయస్థానానికి హాజరు పరుస్తున్నట్లు తెలిపారు.

'అంకమ్మ కథ' గ్రంథం ఆవిష్కరణ

ప్రజాశక్తి-కావలి : ప్రపంచంలోనే అత్యంత ప్రాచీనమైన వీరగాథ చక్రం తెలుగులోని "అంకమ్మ కథ" అని, 54 గంటల నిడివి కల ఈ కథాగానం చేయగలిగిన వారు కావలి మండలం చల్లంచర్ల గ్రామానికి చెందిన దానం అంకయ్య మాత్రమే అని ప్రముఖ రచయిత, తెలుగు నెరవు ట్రస్ట్ నిర్వాహకులు తమనెనావుకు చెందిన న.వెం.రమేష్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక రెడ్ క్రాస్ భవనంలో "అంకమ్మ కథ గ్రంథం" ఆవిష్కరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా "బహుజన కెరటాలు" మాస పత్రిక వ్యవస్థాపకులు పల్లాటి శ్రీరాములు, ప్రముఖ రచయిత చల్లంచర్ల భాస్కర్ రెడ్డి, డాక్టర్ బెజవాడ రవికుమార్‌లు మాట్లాడారు. అంకమ్మ కథ గ్రంథ ఆవిష్కర్త అనంతం దానం అంకయ్య దంపతులను ఘనంగా సత్కరించారు. ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ బెజవాడ ప్రసన్నకుమార్ రూ.5వేలు అంకయ్య దంపతులకు అందజేశారు. కార్యక్రమంలో తెలుగు సాహితీ వేదిక వ్యవస్థాపకులు బెహరా వెంకటలక్ష్మీనారాయణ, రెడ్‌క్రాస్ ప్రతినిధులు రవిప్రకాశ్, గంధం ప్రసన్నాంజనేయులు, అన్నవరం హనుమకుమార్, హరినారపరెడ్డి, బి యస్ ప్రసాద్, ప్రణీత్, సాహిత్య అభిమానులు ఉమాశర్మ, గాయత్రి, చాకలికొండ శారద, ప్రముఖ కళాకారులు చంద్రశేఖర్, రొంపిచర్ల గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-కలిగిరి : కలిగిరిలోని జెడిపి హైస్కూల్లో సూపర్ 7 క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి సీనియర్ క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు ఎస్‌ఐ సూర్యప్రకాష్‌రెడ్డి ఆదివారం బహుమతులు అందజేశారు. ఈ టోర్నమెంట్‌లో 10 జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. హోరాహోరీగా జరిగిన ఈ క్రికెట్‌లో మొదటి, రెండు, మూడు స్థానాల్లో కర్నూల్ టీమ్, ప్రకాశం జిల్లా టీమ్, అన్నమయ్య జిల్లా క్రీడాకారులు నిలిచారు. ఎస్‌ఐ మన ఫౌండేషన్ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం భీమేశ్వరరావు, పీడీ మురళి, తదితరులున్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : డి.ఆర్.విశ్వేశ్వర సేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం కావలి వెంగళరావు నగర్‌లోని డి.ఆర్. విశ్వేశ్వర సేవాసమితి కార్యాలయంలో 60మంది నిరుపేద వృద్ధులకు రూ.60వేల విలువ చేసే బియ్యం, నిత్యావసర సరుకులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సేవలకు ప్రముఖ వైద్యులు, ఉష నర్సింగ్ హోమ్ అధినేత, ఐ.ఎం.ఎ.అధ్యక్షుడు డాక్టర్ సతీష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో విశ్వేశ్వర సేవా సమితి అధ్యక్షుడు బొద్దు వినయ్‌కుమార్ రెడ్డి, సేవాసమితి డైరెక్టర్ తాతిరెడ్డి, సభ్యులు నల్లూరి రామకృష్ణ, సతీష్ సింగ్, రంగనాయకులు పాల్గొన్నారు.

ఘనంగా 'విశ్వోత్సవ్ -23' వేడుకలు

ప్రజాశక్తి-కావలి : స్థానిక విశ్వోదయ ఇంజినీరింగ్ కళాశాలలో గతరెండు రోజులుగా "విశ్వోత్సవ్ -23" జాతీయ స్థాయి సాంకేతిక సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాలలో దాదాపు 1200మంది విద్యార్థులు వివిధ ప్రాంతాల విద్యార్థులు, వివిధ అంశాలలో తమ పరిశోధనలు, వ్యాపారాభివృద్ధికి చేపట్టాల్సిన తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. విజేతలకు ఆదివారం జరిగిన ముగింపు సభలో ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి బహుమతులను అందజేశారు. నిర్వాహకులు డాక్టర్ సునీల్, డాక్టర్ శ్రీధర్ రెడ్డిల ఆధ్వర్యంలో జరిగిన సాంకేతిక సదస్సులో విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీసేందుకు ఏర్పాటు చేసిన క్విజ్, ఎలక్ట్రాన్, విద్యార్థుల ఆలోచనలతో ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్, అత్యంత కౌశలంగా సాగాయి. ప్రిన్సిపాల్ దత్తాత్రేయ శర్మ, కో -కన్వీనర్లు డాక్టర్ దివ్య, డాక్టర్ కృష్ణ బాబులు మాట్లాడారు.

పేద బ్రాహ్మణ కుటుంబానికి చేయూత

ప్రజాశక్తి-కావలి : వెంగళరావు నగర్‌లోని ఆర్థికంగా వెనుకబడిన బ్రాహ్మణ సంఘ సభ్యుల్లో ఒకరైన బ్రాహ్మణ కుటుంబానికి ఆదివారం బ్రాహ్మణ మహా సంఘం తరఫున రూ.2500 విలువచేసే పది సరుకులు, 10కేజీల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ పీవీఎస్ ప్రసాద్, ఆ ఏరియా సెక్రటరీలు అన్నలూరు వెంకట చలపతిరావు, గుండా వంశీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

6వ తరగతికి ప్రవేశ పరీక్షలు



ప్రజాశక్తి-అల్లూరు : మండలంలోని నార్త్ మోపూరు సమీపంలోని దేవిరెడ్డి శారద పాలిటెక్నిక్ ట్రస్ట్ ఆదివారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రవేశ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు దేవిరెడ్డి దశరథ రామిరెడ్డి మాట్లాడారు. ట్రస్ట్ అడ్మిన్ ఇంద్రయుకారులు అనిల్‌కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి తదితరులున్నారు.

ప్రజాశక్తి-అల్లూరు: స్థానిక ఆర్‌జీఆర్ కాలనీలోని మహాత్మ జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలో ఆదివారం విద్యార్థినీలకు 6వ తరగతి ప్రవేశ పరీక్షలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ వివి రమణప్రసాద్ మాట్లాడుతూ 70మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 66మంది మాత్రమే పరీక్షకు హాజరయ్యారని వివరించారు.

కార్పొరేట్‌కు ధీటుగా కెజిబివి పాఠశాలలు

సమగ్ర శిక్ష అడిషనల్ కోఆర్డినేటర్ సిహెచ్ ఉషారాణి

ఇంటర్వ్యూ



ప్రజాశక్తి-నెల్లూరు

కార్పరేట్ స్కూళ్లకు ధీటుగా కెజిబివి పాఠశాలలు ఉన్నాయనిసమగ్ర శిక్ష అడిషనల్ కోఆర్డినేటర్ సిహెచ్ ఉషారాణి పేర్కొన్నారు. బలహీన వర్గాల కోసం, ఆర్థికంగా, సామాజికంగా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు చెందిన బాలికలకు విద్యాసౌకర్యం కల్పించేందుకు 2004లో రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలు, (కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు, కెజిబివి) ఏర్పాటు చేసింది. జిల్లాలో సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో బాలికల అక్షరాస్యత తక్కువగా ఉన్న మండలాల్లో కెజిబివి పాఠశాలలు స్థాపించి విద్యాబోధన చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ పాఠశాల స్థితిగతులు ఎలా ఉన్నాయో ఆమె మాటల్లోనే...

ప్రశ్న. జిల్లాలో ఏయే మండలాల్లో కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశం ఏ విధంగా ఉంటుంది..? ఇంటర్ విద్యాబోధనకు కళాశాలలున్నాయా, ఉంటే ఎంత మంది విద్యార్థులకు ప్రవేశం అవకాశం ఉంది..?

జవాబు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు చెందిన బాలికలకు విద్యా సౌకర్యాలను అందించడానికి 2004 ఆగస్టు భారత ప్రభుత్వంచే ఏర్పాటు చేయబడిన రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలే కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ లేదా కెజిబివిలుగా నామకరణం చేశారు. జిల్లాలో బాలికల అక్షరాస్యత తక్కువగా ఉన్న మండలాలలో సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఈ కెజిబివిలు బాలికల విద్యకు భరోసాగా నిలుస్తున్నాయి. లక్షల రూపాయలు తీసుకుని విద్యను అందించే కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా బోధన సాగిస్తున్న కెజిబివి పాఠశాలలకు ప్రతి ఏటా డిమాండ్ పెరుగుతూ ఉంది. జిల్లా వ్యాప్తంగా కావలి, దుత్తలూరు, వాలేటివారిపాళెం, అన్నాసముద్రపేట, కలిగిరి, కందుకూరు, కొండాపురం, లింగసముద్రం, మర్రి పాడు, సీతారామపురం, ఉలవపాడు, గుడ్లూరు, 12 కెజిబివి పాఠశాలలు ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ పాఠశాలల్లో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యాబోధన అత్యంత సమర్థవంతమైన క్వాలిఫైడ్ ఉపాధ్యాయురాలచే గుణాత్మక విద్యను అందిస్తున్నాం.

ప్రశ్న. ఈ పాఠశాలల్లో 6వ తరగతి ప్రవేశానికి ఎంతమంది విద్యార్థులు చేరేందుకు అవకాశం ఉంది. ప్రవేశానికి ఎవరెవరికీ ప్రధాన్యత ఇస్తారు..? విద్యాబోధన, పరిపాలన పరమైన వ్యవహారాలు చేసేవారందరూ మహిళలేనా.. పురుషులు కూడా ఉన్నారా..?

జవాబు. అనాథ వీధి బాలికలు, పేద పిల్లలతో పాటు, బడిబయటి పిల్లలు, బడి మానేసిన వారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ, దారిద్ర్య రేఖకు దిగువునున్న బాలికలకు తొలి ప్రాధాన్యం కింద ప్రవేశాలు కల్పిస్తాం. అదేవిధంగా వలస కూలీల చిన్నారులు కార్మిక శాఖ అధికారులు సిఫారసు చేసిన వారికి ప్రవేశాలలో ప్రాధాన్యత ఉంటుంది. నాణ్యమైన విద్య ప్రశాంత వాతావరణం వుండి బాలికలకు మాత్రమే ప్రత్యేకంగా ఉన్న ఈ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం పాఠశాల, జూనియర్ కాలేజీలు 2023-24 విద్యాసంవత్సరానికి గానూ 6, 11 తరగతిలో ప్రవేశాలకు జిల్లా విద్యాశాఖ అధికారణి ఆర్‌ఎస్ గంగాభవాని అనుమతితో ఇప్పటికే దరఖాస్తులు ఆహ్వానించాం. 6వ తరగతి ప్రవేశానికి 40మంది విద్యార్థులకు అవకాశం ఉంటుంది. ఇంటర్ విద్య ప్రవేశానికి 40మంది విద్యార్థుల ప్రవేశానికి అనుమతి ఉంటుంది. ఇంటర్మీడియట్‌లో కావలి, సీతారామపురం, కొండాపురం, ఉలవపాడు, వాలేటివారిపాలెంలో ఎంపిసి గ్రూపు, నందిపాడు, అనుమసముద్రం పేటలో బైపిసి గ్రూపు, గుడ్లూరు, లింగసముద్రం నందు హెచ్‌సి గ్రూప్, మర్రిపాడులో అకౌంట్స్ అండ్ టాక్సేషన్, కలిగిరి నందు నర్సింగ్ కోర్సు (ఎంపిహెచ్‌డబ్ల్యు) కందుకూరులో డైరీ సైన్స్ అనే ప్రత్యేక కోర్సులు కలవు. అర్హత కలిగిన ప్రతి విద్యార్థి ఏప్రిల్ 20వ తేదీలోగా వెబ్‌సైట్‌లో ఆధార్ కార్డ్, పాస్ ఫొటో, పుట్టిన తేదీ ధృవీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలి. సందేహాల కోసం జిల్లా గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ చరవాణి 9908837107 లేదా అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ 9849909132 నందు సంప్రదించవచ్చు.

ప్రశ్న. ఈ పాఠశాలల్లో విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన అందుబాటులో ఉందా.. క్రీడల్లో ప్రోత్సాహం ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు..?

జవాబు. ఆంగ్ల మాధ్యమంలో విద్య, పుస్తకాలు, మూడు పూటలా భోజనం ఆరోగ్యకరమైన భోజనం, యూనిఫారం, బూట్లు, సాయంత్రం వేళల్లో స్నాక్స్, పాలు అన్ని ఉచితంగా అందిస్తూ కరాటే, స్పోకెన్ ఇంగ్లీష్, యోగ, కంప్యూటర్ శిక్షణ, డ్యాన్స్, చిత్రలేఖనం, క్రీడలు లాంటి విద్యార్థులకు ఉపయోగపడే అంశాల పట్ల ప్రత్యేక శిక్షణ ఇస్తున్నాం. దీనికి ఉదాహరణ జిల్లాలో కలిగిరి కెజిబివిలో రోప్ జంప్ క్రీడల్లో శిక్షణ పొందిన చిట్టేటి సుష్మి అంతర్జాతీయ స్థాయిలో పాల్గొని రజిత పతకం సాధించి దేశానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెట్టింది. నూతనంగా జిల్లా గర్ల్ చైల్డ్ ఆఫీసర్‌గా బాధ్యతలు తీసుకున్న మమతా ఆధ్వర్యంలో ప్రతిరోజు పిల్లల ఆరోగ్యం చదువులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ప్రతిరోజు మెనూ ప్రకారం విద్యార్థులకు టిఫిన్, భోజనాలు మొదలగు ఏర్పాట్లు పక్కాగా ఉండేటట్లుగా చర్యలు తీసుకుంటున్నారు. ఇలా ప్రత్యేక శ్రద్ధ వహించడం వల్ల గత సంవత్సరం కెజిబివిలో మంచి ఫలితాలు సాధించి కలెక్టర్ చేతి మీద చేతుల మీదుగా ప్రశంసలు కూడా పొందారు.



మాట్లాడుతున్న పొక్కిరెడ్డి బాబురెడ్డి

ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఉపాధ్యాయ పోస్టులను డిఎస్‌సి ద్వారా భర్తీ చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర మాజీ గౌరవ అధ్యక్షులు పి.బాబు రెడ్డి అన్నారు. ఆదివారం ఆత్మకూరు ప్రాంతీయ మండలాలైన మర్రిపాడు, అనంతసాగరం, ఎఎస్‌పేట, ఆత్మకూరు కార్యకర్తల సమావేశం పట్టణంలోని లక్ష్మణరావుపల్లి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆత్మకూరు ప్రాంతీయ కార్యాలయ అధ్యక్షుడు ఎం.గంగాధర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మాజీ గౌరవ అధ్యక్షులు పి.బాబురెడ్డి, జిల్లా అధ్యక్షులు వి.వి.శేషులు, జిల్లా కోశాధికారి మురళీధర్ రావు హాజరయ్యారు సందర్భంగా పి.బాబురెడ్డి మాట్లాడుతూ విలీనం పేరుతో పాఠశాలలను మూసి వేయవద్దని, ఉపాధ్యాయ పోస్టులను డిఎస్‌సి ద్వారా భక్తి చేయాలని, నూతన పిఆర్‌సిని ప్రకటించాలని, బకాయి ఉన్న కరువు బత్యాలను వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు శేషులు మాట్లాడుతూ మండలాల్లో పాఠశాలలోని సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని పరిష్కరించడంలో తాము కృషి చేయగలమని హామీనిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు మోహన ప్రసాద్, బి.శివప్రసాద్‌రావు, నాలుగు మండలాల అధ్యక్ష కార్యదర్శులు, కార్యకర్తలు, విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

సిఐటియు నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-సీతారామపురం

సిఐటియు సీతారామపురం మండల కమిటీ సమావేశం ఆదివారం చలపతి అధ్యక్షతన నిర్వహించగా, సిఐటియు నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా భూమన రామిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వం యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్, ఆశ, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన కార్మికులు, 104, 108 విఆర్‌ఎలకు కనీస వేతనం అమలు చేసి ప్రభుత్వ పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించి అన్ని రకాల సదుపాయాలను కల్పించాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కె.అజయ్ కుమార్, సిఐటియు మండల కార్యదర్శి కోడె రమణయ్య, సిఐటియు నాయకులు సుహాసిని, ఆదిలక్ష్మి, భవాని, వసంత, చలపతి, నాగార్జున, మధు, తదితరులు పాల్గొన్నారు.

కూల్ డ్రింక్స్‌ను నియంత్రించాలి : జెవివి



ప్రజాశక్తి-కావలి : సమాజంలో శీతల పానీయాలు నియంత్రించి, సహజపానియాలు సేవించి, ఆరోగ్యంగా జీవించాలని జనవిజ్ఞాన వేదిక కావలి పట్టణ అధ్యక్షులు తోట.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని వేమిరెడ్డి అయ్యప్పరెడ్డి విగ్రహం కూడలిలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పట్టణ ప్రజల అవగాహన కోసం కరపత్రాలను విస్తృతంగా ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు తోట.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శీతలపానీయాలు సేవించడం వల్ల స్థూలకాయం, కిడ్నీ, లివర్ సంబంధిత వ్యాధులు, అధిక రక్తపోటు, దంత క్షయం, ఎముకలు పెలుసు బారిపోవుట, కేన్సరు, పురుషోత్వ లోపాలు, మధుమేహం మొదలగు వ్యాధులు సంభవించి ఆర్థికంగా నష్టపోతున్నారని తెలియజేశారు. వేసవికాలంలో పండ్ల రసాలైన నిమ్మరసం, చెరుకురసం, మజ్జిగ, గంజి, రాగిజావ, అంబలి, కొబ్బరినీళ్ళు, బత్తాయి రసం సేవించి ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పేర్కొన్నారు. జె.వి.వి. కోశాధికారి టి.సుబ్బరామశర్మ, ఉపాధ్యక్షులు పాపిశెట్టి జానకి రామ్, కందికట్టు. నారాయణ, సంయుక్త కార్యదర్శులు ఎస్.కె.ఖాదర్ భాషా, శ్రీకర్ల. వెంకయ్య, ఇ.సి. సభ్యులు మల్లికార్జున రావు, సీనియర్ సభ్యులు లోక్‌సత్తా ఎం.మాలకొండారెడ్డి, సభ్యులు గాదిరెడ్డి.మురళి, కత్తి. శ్రీనివాసులు, జి.శివయ్య, అమిరిశెట్టి.హజరతయ్య, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

హిందూ-ముస్లిములు సఖ్యతగా ఉండాలి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : హిందూ-ముస్లిముల సఖ్యతతో ఉంటే రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోవూరు మాజీ ఎంఎల్‌ఎ పోలంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని కొరుటూరు గ్రామంలో టిడిపి మండల అధ్యక్షులు రావెళ్ల వీరేంద్ర చౌదరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ఆయన కుమారులు కోవూరు నియోజకవర్గ టిడిపి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. మైనార్టీ నేత ఎస్.కె.ఇంతియాజ్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చెంచు కిషోర్ బాబు, కొండూరు సుధాకర్ రెడ్డి, అధికార ప్రతినిధి చెముకుల కృష్ణచైతన్య, ఈదురు చెన్నయ్య, గులాం, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేటీకరణతో ఉద్యోగాలకు ఇబ్బందులు



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ప్రభుత్వ సంస్థలను ప్రయివేటు పరం చేయడంతో పేద ప్రజలకు ఉద్యోగాలు రావని సిపిఎం జిల్లా సెక్రటేరియట్ సభ్యులు మోహన్ రావు అన్నారు. ఆదివారం ఆత్మకూరు పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో కేంద్రంలో బిజెపి వ్యవహరిస్తున్న తీరుపై ప్రజలకు వివరించేందుకు సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమం సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్ రావు మాట్లాడుతూ దేశం మొత్తం మీద ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, రాజ్యాంగాన్ని కాపాడాలని ప్రజా ఆస్తులను కాపాడాలని కార్పొరేట్లకు అప్పగిస్తున్న కృష్ణపట్నం పోర్ట్, విద్యుత్ థర్మల్ ప్లాంట్ , రైల్వే విమానాలు గనులు, ప్రయివేట్ పరం చేయకుండా ఆపాలని ప్రభుత్వ పరిశ్రమలు గానే ఉంచాలని ప్రజల ద్వారా వచ్చిన ప్రభుత్వ ఆస్తులను అమ్మొద్దని తెలియజేశారు. ఈ అన్ని సమస్యలపైన ప్రజా చైతన్య యాత్ర ప్రచార భేరి ఈనెల 14 నుంచి 30వ తేదీ వరకు నిర్వహిస్తున్నామన్నారు. అనం తరం జిల్లా కౌలు రైతు సంఘం నాయకులు గంటా లక్ష్మీపతి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ఆదానికి ప్రభుత్వ ఆస్తులను కట్టబెడుతుందని అదాని ఆస్తులు దేశంలోనే రెండో స్థానంలో ఉన్నాడని తెలిపారు. మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ షేక్ సంధాని, ఎపి రైతు సంఘం నాయకులు లక్కు కృష్ణప్రసాద్, ఆవాజ్ జిల్లా నాయకులు యస్దాని, ఆళ్ల హజరత్తయ్య, వాగాల శ్రీహరి, ఉద్యోగులు వాగాల పెంచలయ్య, నారయ్య, గద్దర్‌బాబు, రమణయ్య, తదితరులున్నారు.

గుమ్మళ్లదిబ్బలో ప్రచారభేరి



ప్రజాశక్తి-కోవూరు : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై గ్రామ గ్రామాన ప్రచార భేరిలో భాగంగా గుమ్మళ్లదిబ్బ గ్రామంలో ఆదివారం ప్రచారయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సురేంద్ర మాట్లాడుతూ మోడీ అధికారంలోకి రాగానే యువతకి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని హామీనిచ్చారని తెలిపారు. ఉద్యోగాలు ఇవ్వకపోగా, ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రయివేటీకరణ చేస్తున్నారని విమర్శించారు. ఈ ప్రయివేటీకరణ వల్ల ఎస్‌సి ఎస్‌టి బిసి మైనార్టీలు రిజర్వేషన్ కోల్పోతారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శేషయ్య, మునవర్, బాబు, రమేష్, యస్దాని, బుజ్జియ్య, కాలేషా, శివ, సురేష్, రతనమ్మ, బీబీజాన్ సుహాసిని, హరి, వెంకటేష్, గోవర్ధన్, విజయ్, ఖాదర్ భాషా తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో ప్రచార భేరి



ప్రజాశక్తి-కావలి : వామపక్ష పార్టీలు ఇచ్చిన పిలుపు మేరకు సిపిఎం, సిపిఐ పార్టీల ఆధ్వర్యంలో ఆదివారం 36వ వార్డు గిరిజన కాలనీలో ప్రచార భేరి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని, కేంద్ర ప్రభుత్వ దుర్మార్గపు పాలనను ప్రతిఒక్కరూ నిలదీయాల్సిన అవసరం ఉందన్నారు. నాడు బ్రిటీష్ పాలకులను తరిమికొట్టి మనం స్వాతంత్ర్యం తెచ్చుకున్నామన్నారు. నేడు వచ్చిన స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడానికి మళ్లీ ఉద్యమించాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. కార్మికులకు కనీస వేతనం ఇవ్వడం లేదని, పేదలకు వైద్యం, విద్య అందనంత ఖరీదుగా కార్పొరేట్ వ్యాపారంగా నేడు మారిపోయి ఒదని కొని తినలేని పరిస్థితిలో నిత్యవసర వస్తువులు ఉన్నాయన్నారు. దీనివల్ల పేదలు ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ విధానాలు అమలు చేస్తూ ప్రజలపై మోయలేని బారాలు మోపుతున్నదని ప్రజలు సమస్యలు పరిష్కారం కోసం ప్రజలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కే చెన్నయ్య, వెంకటేశ్వర్లు, ప్రసాద్, సుబ్బారావు, సిపిఐ నాయకులు కొప్పర్తి నాగరాజు, బోస్ తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల గడపగడపకు మనప్రభుత్వం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రాష్ట్ర ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందరి అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నారని, ఇలాంటి అభివద్దిని చూసి ఓర్వలేని ప్రతిపక్ష పార్టీలు ప్రజలకు చెప్పుడు మాటలు చెప్పి ప్రలోభాలకు గురిచేస్తున్నారని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని వెన్నవాడ సచివాలయం పరిధిలోని గండ్లవీడు గ్రామంలో ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు కాలనీల్లో పర్యటించిన ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి ప్రభుత్వం మూడేళ్ల కాలంలో ప్రతి కుటుంబానికి అందచేసిన సంక్షేమ పథకాల కరపత్రాలను వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌సి కాలనీలో పర్యటిస్తున్న ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డికి కాలనీవాసులు తమ భూములకు పట్టాలు మంజూరు చేసే విధంగా చూడాలని కోరడంతో ఆ భూములు మూడు శాఖలకు చెందిన అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా కృషి చేస్తానని హామీనిచ్చారు. అనంతరం గ్రామంలో రూ.25లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన రోడ్లు, డ్రైన్ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. అనంతరం గండ్లవీడు గ్రామంలో సచివాలయ సేవలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిపి కేతా వేణుగోపాల్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ వల్లపనేని రాజేంద్ర, పెమ్మసాని శ్రీనివాసులు నాయుడు, సర్పంచ్ మాముడూరి నరసింహులు, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పట్టణంలోని 17వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సర్దార్ ఆధ్వర్యంలో ఆదివారం మా నమ్మకం నువ్వే జగన్ మా భవిష్యత్తు నువ్వే జగనన్న అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి తిరిగి ప్రజలు ఆమోదంతో స్టిక్కర్లను అంటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పెద్దపేట వేస్తున్నారన్నారు. కార్యక్రమంలో వార్డు గృహసారథులు మైముద్దీన్, జమీర్, వల్లిద్దీన్ తదితరులున్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని తూర్పు బోయమడుగుల ఎస్‌సి కాలనీలో ఆదివారం 'మా నమ్మకం నువ్వే జగన్' అనే కార్యక్రమంలో గడపగడపకు తిరుగుతూ ప్రతి ఇంటికి వెళ్లి మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను ఇంటి తలుపులకు అతికించారు.మండల కన్వీనర్ ఆంధ్ర బాల గురువారెడ్డి, కామేపల్లి వెంకటరత్నం, గుంటుపల్లి నాగభూషణం, ఏనుగు వెంకటేశ్వర రెడ్డి, బొమ్మ వెంకటరెడ్డి పాల్గొన్నారు.



నాగలి మోస్తున్న ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి

ప్రజాశక్తి-మర్రిపాడు : గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి పొంగూరు సచివాలయ పరిధిలోని కేతిగుంట పల్లిపాడు గ్రామాలలో పర్యటించారు. కేతిగుంటలో ఇటీవల మృతి చెందిన రిటైర్డ్ అగ్రికల్చర్ ఎడి శ్రీరాములు సతీమణి అనసూయమ్మ పరామర్శించారు. ఎంఎల్ఎకు రైతులు నాగలిని బహూకరించారు. ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం తరపున అందిన సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను చదివి వినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబాన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధి పొందుతున్న వారిని చూసి వాళ్ల సంతోశాన్ని తాము పంచుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు వైసిపి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, స్థానిక సర్పంచ్ హరితేజ, పొంగూరు వైసిపి నాయకులు శ్రీనివాస్ రెడ్డి, బోదవాడ సర్పంచ్ మంచాల హరిబాబు, రామకృష్ణారెడ్డి, బేరి రామ్మోహన్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అల్లూరు : నియోజకవర్గంలో హ్యాట్రిక్ ఎంఎల్ఎగా రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని గెలిపించుకోవాలని నార్త్ ఆములూరు సర్పంచ్ షేక్ కరిముల్లా షా ఖాదర్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని నార్త్ ఆములూరు దళితవాడలో మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రభుత్వ పథకాలను ప్రజలకు పూర్తిస్థాయిలో వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుండి నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందాయని ఆయన అన్నారు. కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మన గ్రామానికి విస్తృత సేవలు అందించారని గుర్తు చేశారు. మరొక్కసారి ఆయనకు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటికి వెళుతున్న క్రమంలో సాదరంగా మహిళలు ఆహ్వానించి రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిపై చర్చిస్తున్నారని తెలిపారు. పంచాయతీలోని అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశామన్నారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ బెల్లంకొండ రమేష్, వాలంటీర్లు గృహ సారథులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-జలదంకి : వివక్ష లేని సంక్షేమ అభివృద్ధి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని మండల సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ పేర్కొన్నారు. మండలంలోని అన్నవరం అరుంధతీయవాడలో ఆదివారం ఆ పంచాయతీ సచివాలయ కన్వీనర్ దామెర్ల దేవదాసు అధ్యక్షతన జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇందిరమ్మ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లోనే వివక్ష లేని పారదర్శక సంక్షేమ అభివృద్ధి జగన్‌తోనే సాధ్యమైందన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుమ్మడి మార్తమ్మ, వైసిపి నాయకులు గుమ్మిడి రమేష్, సచివాలయ కన్వీనర్ ఆలూరు నర్సారెడ్డి తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో జలదంకి వైసిపి నాయకులు వాకా శ్రీనివాసులు రెడ్డి, గున్నంరెడ్డి కృష్ణారెడ్డి, ఒంగోలు రవికృష్ణ, వార్డు మెంబర్లు సోషల్ మీడియా కన్వీనర్ డేగ సురేష్ యాదవ్, గృహసారథులు, తదితరులు పాల్గొన్నారు.



అమర సైనికుల మరణంపై న్యాయ విచారణ చేపట్టాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

జమ్మూ కాశ్మీర్ పుల్వామాలో జరిగిన అమర సైనికులు మరణంపై న్యాయ విచారణ చేపట్టాలని ఆదివారం ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ బస్టాండ్ వద్ద పలు పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు నేతలు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా న్యాయవాది శేషారెడ్డి మాట్లాడుతూ 2019 ఫిబ్రవరి 14న జమ్మూ కాశ్మీర్ పుల్వామాలో జరిగిన అమర సైనికుల మరణంపైన ఇటీవల ఆనాటి గవర్నర్ సచ్చిపాల మాలిక్ వెల్లడి చేసిన విషయాలపై వెంటనే సెట్టింగ్ జడ్జితో న్యాయవిచారణ జరిపించి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని తాము కోరుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్‌చైర్మన్ షేక్ సంధాని, సిఐటియు మండల అధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య, ఎపి రైతు సంఘం నాయకులు లక్కు కృష్ణప్రసాద్, ఆవాజ్ జిల్లా నాయకులు యస్దాని, సురేష్, వన్నెం నాగరాజు, వాగాల శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.